జాతీయ తెలుగు దినపత్రిక

# తెహెలా

ప్రతి వార్త సంచలనం






హైదరాబాద్, విజయవాడ బుధవారం 08-04-2026 పేజీలు : 6


# తెలంగాణలో కేసీఆర్‌ను ఎలా మార్చారో, కేరళంలో కూడా విజయన్‌ను మార్చేస్తారు

- కేరళం రాష్ట్రంలోని కోవలంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి
- కేరళం సీఎం పినరయి విజయన్‌పై తీవ్ర విమర్శలు గుప్పించిన రేవంత్ రెడ్డి
- తెలంగాణ అభివృద్ధిపై పరిశీలించుకోవచ్చని సవాల్
- మీ డాష్ కామెంట్‌కు నేను రాష్ కామెంట్ చేయబోను: పినరయి విజయన్ కు రేవంత్ రెడ్డి కౌంటర్
- పాత లెక్కలు కాదు... కొత్తవి చూడండి



సదుపాయాల కల్పనపై అధ్యయనం కోసం దక్షిణ కొరియాలో పర్యటించామని, తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలపాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. నిఖత్ జరీన్‌కు రూ. 2 కోట్లు, డీఎస్పీ ఇచ్చాం : అంతర్జాతీయ క్రీడా ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వివిధ క్రీడల్లోని ప్రముఖులను ఇందులో భాగస్వాములను చేసినట్లు గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తోందని తెలిపారు. బాక్సింగ్ ఛాంపియన్ నిఖత్ జరీన్‌కు రూ. 2 కోట్లు, డీఎస్పీ ఇచ్చి ప్రోత్సహించామన్నారు. క్రికెటర్ సిరాజ్‌కు రూ. కోటి, ఇంటి స్థలంతో పాటు డీఎస్పీ ఉద్యోగం ఇచ్చి సత్కరించినట్లు తెలిపార. క్రీడల్లో రాణించాల్సిన యువత మత్తుబారిన పడటం బాధాకరమైన విషయమని ఆందోళన వ్యక్తం చేశారు. పంజాబ్ వంటి రాష్ట్రాల్లో యువత డ్రగ్స్ బారినపడి జీవితాలు నాశనం చేసుకున్నారని అన్నారు. ఇటీవల కాలంలో హైదరాబాద్‌లో కూడా డ్రగ్స్ కల్చర్ విపరీతంగా పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ పోలీసులు సైబర్ నేరాలు, డ్రగ్స్ కట్టడిలో చాలా ముందున్నారని పేర్కొన్నారు. కొన్ని దశాబ్దాలుగా ఒలింపిక్స్‌లో భారత ఫుట్‌బాల్ జట్టుకు ప్రాతినిధ్యం లేకపోవటం విచారకరమని సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. 140 కోట్ల జనాభా ఉన్న దేశం ఒలింపిక్స్‌లో ఒక్క గోల్డ్ మెడల్ సాధించలేకపోవటం బాధాకరమని చెప్పారు. క్రీడా సదుపాయాల కల్పనపై అధ్యయనం కోసం తాము దక్షిణ కొరియాలో పర్యటించినట్లు తెలిపారు. హైదరాబాద్‌ను

మిగతా 2లో

కేరళం సీఎం పినరయి విజయన్ తన 120 నెలల పాలనలో పూర్తిగా విఫలమయ్యారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. కేరళంలో సరైన అవకాశాలు లేక యువత ఉపాధి కోసం విదేశాలకు వెళ్లారని ఆరోపించారు. కేరళంలో వృద్ధులు, చిన్నపిల్లలే ఎక్కువగా కనిపిస్తున్నారని తెలిపారు. విద్యావంతులు నైపుణ్యం కలిగిన యువత విదేశాలకు వెళ్లడం సరికాదన్న ఆయన వాళ్లు తిరిగొచ్చి ఉపాధి పొందేలా చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ మాదిరి అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడం లాంటివి కేరళంలో అమలు చేస్తామని రేవంత్‌రెడ్డి వివరించారు. తెలంగాణలో ఏ మూలకైనా వెళ్లి తాము అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించవచ్చని పినరయి విజయన్ సహా ఎల్‌డీఎఫ్ నేతలకు స్పష్టం చేశారు.



## ఇరాన్‌కు ట్రంప్ రెండు వారాల గడువు కాల్పుల విరమణకు గ్రీన్ సిగ్నల్

- అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన రెండు వా... కాల్పుల విరమణ ఒప్పందం
- రెండు వారాల కాల్పుల ఒప్పందంపై ప్రకటన విడుదల చేసిన శ్వేతసౌధం
- పాకిస్థాన్ ప్రధాని అభ్యర్థన మేరకు ఈ నిర్ణయమన్న ట్రంప్
- హార్మూజ్ జలసంధిని తెరవాలనే షరతు విధించిన అమెరికా

2లో

## రేవంత్ రెడ్డిపై కేరళ సీఎం ఘాటు విమర్శలు



- రేవంత్ రెడ్డికి కేరళ సీఎం విజయన్ కౌంటర్
- సీఎం హోదాలో అలా మాట్లాడొచ్చా అని విజయన్ ప్రశ్న
- అభివృద్ధి, అవినీతిలో మీ రాష్ట్రం స్థానమెంత?
- రేవంత్ వ్యాఖ్యలకు ఘాటుగా బదులిచ్చిన కేరళ సీఎం విజయన్
- రాజకీయ విభేదాలు సహజం కాని వ్యక్తిగత దూషణలు తగవని హితవు

## దేశం కోసం నేను, నా ప్రజలు ప్రాణత్యాగానికి సిద్ధం: ఇరాన్ అధ్యక్షుడు



2లో

- 14 మిలియన్లకు పైగా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారన్న పెజెష్కియాన్
- పోరాటాన్ని ఆపే ప్రసక్తి లేదని స్పష్టీకరణ
- ఇరాన్ కోసమే నిలబడ్డాను.. నిలబడతానని వ్యాఖ్య



2లో

## ఎన్నికలు ఎప్పుడొచ్చినా కాంగ్రెస్ పార్టీ సింగిల్ డిజిట్‌కు పరిమితం: హరీశ్ రావు

## 200 యూట్యూబ్ చానళ్లను బీఆర్ఎస్ కొనుగోలు చేసింది: జూపల్లి కృష్ణారావు

- యూట్యూబ్ చానళ్లతో బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందన్న జూపల్లి
- బీఆర్ఎస్ ప్రచారాలను కాంగ్రెస్ కార్యకర్తలు దీటుగా ఎదుర్కోవాలని పిలుపు
- పార్టీ కోసం ప్రతి కార్యకర్త రోజుకు గంట సమయం కేటాయించాలన్న జూపల్లి



2లో



## లష్కరే తొయిబా ముఠాను పట్టుకున్న పోలీసులు- 16 ఏళ్లుగా పరారీలో ఉన్న పాక్ ఉగ్రవాది అరెస్ట్

: శ్రీనగర్ కేంద్రంగా పనిచేస్తున్న అంతర్రాష్ట్ర లష్కరే తోయిబా ఉగ్ర ముఠాను జమ్ము కశ్మీర్ పోలీసులు ఛేదించారు. ఈ ఆపరేషన్‌లో ఇద్దరు మోస్ట్ వాంటెడ్ పాకిస్థానీ ఉగ్రవాదులతో

## రాహుల్ బాబా విను- బీజేపీ అధికారంలోకి రాగానే- దేశం నుంచి చొరబాటుదారులను వెనక్కి పంపిస్తాం: అమిత్ షా

-బంగాల్, అసోం, త్రిపురల్లో చొరబాటుదారులు పెరిగేందుకు కాంగ్రెస్ సహకారం బీజేపీ అధికారంలోకి రాగానే వాళ్లను పంపించేస్తాం- స్పష్టం చేసిన అమిత్

2లో



జాతీయ తెలుగు దినపత్రిక
తెహెల్కా
ప్రతి వార్త సంచలనం



# తెలంగాణలో కేసీఆర్‌ను ఎలా మార్చారో, కేరళంలో కూడా విజయన్‌ను మార్చేస్తారు : రేవంత్

: కేరళం సీఎం పినరయి విజయన్ తన 120 నెలల పాలనలో పూర్తిగా విఫలమయ్యారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. కేరళంలో సరైన అవకాశాలు లేక యువత ఉపాధి కోసం విదేశాలకు వెళ్లారని ఆరోపించారు. కేరళంలో వృద్ధులు, చిన్నపిల్లలే ఎక్కువగా కనిపిస్తున్నారని తెలిపారు. విద్యావంతులు నైపుణ్యం కలిగిన యువత విదేశాలకు వెళ్లడం సరికాదన్న ఆయన వాళ్లు తిరిగొచ్చి ఉపాధి పొందేలా చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ మాదిరి అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడం లాంటివి కేరళంలో అమలు చేస్తామని రేవంత్‌రెడ్డి వివరించారు. తెలంగాణలో ఏ మూలకైనా వెళ్లి తాము అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించవచ్చని పినరయి విజయన్ సహా ఎల్‌డీఎఫ్ నేతలకు స్పష్టం చేశారు. ఎన్నికలు కేరళం, తెలంగాణ మధ్య కాదన్న రేవంత్ యూడీఎఫ్, ఎల్‌డీఎఫ్ మధ్య జరుగుతున్నాయని తెలిపారు. పినరయి విజయన్ పని అయిపోయిందన్న రేవంత్‌రెడ్డి, మూడింట రెండొంతుల మెజార్టీతో యూడీఎఫ్ గెలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇటీవల తనపై పినరయి చేసిన విమర్శలను రేవంత్‌రెడ్డి తోసిపుచ్చారు.

మోదీ, విజయన్‌ల మధ్య ఒప్పందం ఉంది : తెలంగాణలో కేసీఆర్‌ను ఎలా మార్చారో కేరళంలో విజయన్‌ను కూడా అలా మారుస్తారని రేవంత్ రెడ్డి అన్నారు. విజయన్‌గాడ్ ఫాదర్ మోదీ దిల్లీలో ఉన్నారన్నారు. ఆయనే విజయన్‌ను కేసుల నుంచి రక్షిస్తున్నారని రేవంత్ వివరించారు. మోదీ, విజయన్ మధ్య ఒప్పందం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. కేరళంలో సక్సెస్ స్టోరీ విజయన్ పాలనలో వచ్చింది కాదని ఉమెన్‌చాందీ, కరుణాకరన్ కేరళం అభివృద్ధి కోసం బాటలు వేశారన్నారు. పినరయి విజయన్‌కు కాలం అయిపోందని అన్నారు. తెలంగాణలోని ఏ మూలకైనా వెళ్లి మేం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వారు పరిశీలించవచ్చున్నారు. ఈ విషయంలో తాను విజయన్‌కు సవాల్ విసురుతున్నానన్నారు. చర్చకు సిద్ధం : పినరయి విజయన్ కేరళం ప్రజలను మోసం చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఇందుకు సంబంధించి తాను చాలా ఆధారాలు ఇచ్చానన్నారు. వారు తెలంగాణపై(పినరయి విజయన్) తప్పుడు సమాచారం ఇస్తున్నారని అన్నారు. దీనిపై పినరయి విజయన్‌తో చర్చకు తాను సిద్ధమని రేవంత్ రెడ్డి తెలిపారు. ఆయనకు ఆదర్శవంతమైన నేతలు మోదీ, అమిత్‌షానా లేక జ్యోతిబసు, సోమనాథ్ చటర్జీనా అని ప్రశ్నించారు. విజయన్ ప్రధాని మోదీ సూచనలు తీసుకుంటున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. ఒక మోదీ దిల్లీ నుంచి పాలిస్తే మరో మోదీ తిరువనంతపురం నుంచి పాలిస్తున్నారని ఎద్దేవా చేశారు. కేరళంలో విజయన్ మోదీలా పాలిస్తున్నారన్నారు. ఓట్ల కోసం మోదీలానే విజయన్ తన పేరుతో ప్రచారం చేస్తున్నారన్నారు.

"కేరళంలో పోటీ తెలంగాణ, కేరళం మధ్య కాదు. ఎల్డీఎఫ్, యూడీఎఫ్ మధ్య జరుగుతోంది. నేను అడిగిన ప్రశ్నలకు ఆయన (పినరయి విజయన్) సమాధానం చెప్పాలి. ఆయన 120 నెలల పాటు కేరళంను పాలించారు. ఆయన తన పాలనపై కేరళం ప్రజలకు సమాధానం చెప్పాలి. నేను వాస్తవాలను ప్రజల ముందు ఉంచాను. ఆ సమాచారంపై ఆయన తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అందుకే వాస్తవాలతో కూడిన లేఖ కూడా రాశాను. వాటిపై ఆయనతో చర్చించడానికి సిద్ధంగా ఉన్నాను. పినరయి విజయన్ స్నేహితుడు కేసీఆర్ 2023-24 ముందు వరకూ తెలంగాణలో అధికారంలో ఉండేవారు. అప్పుడు తెలంగాణ పరిస్థితిని విజయన్ ప్రస్తావించారు. నేను అప్పుడు అధికారంలో లేను. ఆ పాలనను చూసే తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను ఇంటికి పంపారు. ఇప్పుడు పినరయి విజయన్ వంతు వచ్చింది"-రేవంత్‌రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి

సీఎం రేవంత్‌రెడ్డి సవాల్‌పై స్పందించిన కేరళ ముఖ్యమంత్రి : తనతో చర్చకు రావాలన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్‌పై కేరళం సీఎం పినరయి విజయన్ స్పందించారు. రేవంత్‌రెడ్డితో చర్చకు దిగే ఉద్దేశం తనకు లేదని వివరించారు. రేవంత్‌తో చర్చకు దిగేందుకు తెలంగాణ రాష్ట్రంలో పార్టీలు ఉన్నాయని, రేవంత్ ప్రభుత్వ పనితీరుపై తెలంగాణ ప్రజలే తీర్పు ఇవ్వాలని విజయన్ తెలిపారు. కేరళంలో ఎన్నికల ప్రచార సభలో అభివృద్ధిపై తనతో చర్చకు రావాలని రేవంత్ రెడ్డి సవాల్ విసిరిన విషయం తెలిసిందే. తెలంగాణ, కేరళ రాష్ట్రాల మధ్య అభివృద్ధిపై మొదలైన మాటల యుద్ధం మరింత ముదిరింది. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఘాటైన పదజాలంతో, స్పష్టమైన గణాంకాలతో బదులిస్తూ ఒక బహిరంగ లేఖ రాశారు. తాను గౌరవప్రదంగా విమర్శలు చేసినప్పటికీ, విజయన్ మాత్రం అమర్యాదకరమైన భాషను ఉపయోగించారని రేవంత్ ఆక్షేపించారు. "మీ డాష్ కామెంట్‌కు నేను రాష్ కామెంట్ చేయబోను" అంటూ చురక అంటించిన ఆయన, మీరు మా రాష్ట్రానికి వచ్చినప్పుడు అతిథికి ఇవ్వాల్సిన పూర్తి గౌరవం ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు, ఇదే నా చివరి స్పందన అంటూ రేవంత్ రెడ్డి తన లేఖను ఎక్స్ లో పంచుకున్నారు. తెలంగాణ ప్రస్తుత పనితీరుపై తీర్పు ఇవ్వడానికి పినరయి విజయన్ 2023-24 నాటి నీతి ఆయోగ్ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సూచీని ఉటంకించడంపై రేవంత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ సూచీ పదేళ్ల బీఆర్ఎస్-బీజేపీ పాలన చివరి రోజులను ప్రతిబింబిస్తుందని, 28 నెలల క్రితం 2023 డిసెంబరులో ఆ పాలన ముగిసిందని గుర్తుచేశారు. తమ ప్రభుత్వ పనితీరును కొత్త గణాంకాలతో అంచనా వేయాలని ఆయన సవాలు విసిరారు.

"2024-25 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ జీఎస్‌డీపీ రూ. 16.12 లక్షల కోట్లకు చేరింది. జాతీయ సగటు 9.9 శాతం ఉండగా, తెలంగాణ వృద్ధి రేటు 10.1 శాతంగా నమోదైంది. ఆర్బీఐ స్టాటిస్టిక్స్ 2024-25 నివేదిక ప్రకారం, రాష్ట్ర తలసరి ఆదాయం రూ. 3.87 లక్షలకు పెరిగింది. ఈ విషయంలో కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, చివరకు కేరళను కూడా అధిగమించి దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది" అని రేవంత్ రెడ్డి తన లేఖలో స్పష్టంగా వివరించారు. కేరళ సాధించిన విజయాలు కొన్ని దశాబ్దాల కృషి ఫలితమని అంగీకరిస్తూనే, ప్రత్యేకంగా విజయన్ హయాంలో ఏం జరిగిందో ప్రజలకు వివరించాలని హితవు పలికారు. 2025 చివరి నాటికి కేరళ తీవ్ర పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించిన తొలి రాష్ట్రంగా అవతరిస్తుందని విజయన్ చేసిన ప్రకటనను రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. "ఇప్పుడు ఏప్రిల్ 2026 నడుస్తోంది. ఇంకా 64,006 కుటుంబాలకు మైక్రో-ప్లాన్‌లు అందుతున్నాయని మీరే లేఖలో చెబుతున్నారు. మరి తీవ్ర పేదరికం నిజంగా నిర్మూలించబడిందా? నవంబర్ 1, 2025 నాటి మీ ప్రకటనను ఏదైనా స్వతంత్ర సంస్థ ధృవీకరించిందా?" అని నిలదీశారు.

# రేవంత్ రెడ్డిపై కేరళ సీఎం ఘాటు విమర్శలు-

ఎప్పుడూ హుందాగా వ్యవహరించే కేరళ సీఎం విజయన్, తాజాగా తెలంగాణ సీఎం రేవంత్‌పై ఘాటుగా స్పందించారు. ఒకరకంగా చెప్పాలంటే రేవంత్ రెడ్డిని కించపరిచేలా ఉండే మలయాళ పదాలను ఉపయోగించడం కేరళ రాజకీయాల్లో సంచలనం సృష్టించింది. ఇటీవలే రేవంత్ చేసిన కామెంట్స్ తనను వ్యక్తిగతంగా, రాజకీయంగా కించపరిచేలా ఉన్నాయని భావించిన విజయన్ ఈ మేరకు తీవ్రస్థాయిలో స్పందించినట్లు తెలుస్తోంది. మంగళవారం రోజు కేరళలోని కన్నూర్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ సమావేశంలో విజయన్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు బదులిస్తూ, తనపై రేవంత్ చేసిన వ్యాఖ్యలను కేరళ ముఖ్యమంత్రి తప్పుపట్టారు. మలయాళం భాషలోని పరుష పదజాలంతో సీఎం రేవంత్‌పై విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి లాంటి రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న రేవంత్ ప్రసంగాల్లో ఇంతటి దారుణమైన భాషను ఉపయోగించొచ్చా అంటూ విజయన్ ఫైర్ అయ్యారు. సీఎం స్థాయి పదవికి తగిన ప్రమాణాలను రేవంత్ పాటిస్తున్నారా లేదా అని ఆయన ప్రశ్నించారు. కేరళ ఎన్నికల చివరి దశ ప్రచార కార్యక్రమాల హడావిడి కారణంగా రేవంత్ వ్యాఖ్యలపై స్పందించేందుకు తనకు సరిపడా సమయం లేదన్నారు. రేవంత్ రెడ్డి చేసిన అన్ని వ్యాఖ్యలపై త్వరలోనే సరైన సమయంలో స్పందిస్తానని విజయన్ వెల్లడించారు. ఒక ముఖ్యమంత్రికి ఇవ్వాల్సిన కనీస మర్యాదను ఇచ్చారా లేదా అనేది ఆత్మపరిశీలన చేసుకోవాలని రేవంత్‌కు ఆయన సూచించారు. 'దశ మోనే రేవంత' అనేది మలయాళం భాషలో వ్యంగ్య విమర్శలకు ప్రయోగించే పదం. ఇటీవలే 'నీ పో మోనే విజయ' (నీ పని అయిపోయింది. ఇక వెళ్లు విజయన్) అని సీఎం రేవంత్ విమర్శించారు. దీనికి ఇప్పుడు విజయన్ పరుష పదజాలంతో కౌంటర్ ఇచ్చారు. బీజేపీకి గుండు సున్నా ఖాయంకేరళ ప్రజలంతా మళ్లీ సీపీఎం సారథ్యంలోని లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్) ప్రభుత్వాన్నే కోరుకుంటున్నారని సీఎం విజయన్ అన్నారు. 2021 ఎన్నికల నాటి కంటే ఎక్కువ అసెంబ్లీ సీట్లతో ఈసారి అధికారంలోకి వస్తామని విశ్వాసం వెలిబుచ్చారు. అన్నిచోట్లా కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమికి ప్రజా తిరస్కరణే ఎదురవుతోందని ఆయన పేర్కొన్నారు. బీజేపీ సారథ్యంలోని ఎన్‌డీఏ కూటమి గుండు సున్నాకు పరిమితం కావడం ఖాయమని విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా క్షేత్రస్థాయిలో ప్రజలతో మాట్లాడినప్పుడు తాను ఈ అంశాలను గుర్తించానని విజయన్ తెలిపారు. "కేరళ ఎన్నికల్లో సీపీఎం- బీజేపీ మధ్య అవగాహన కుదిరిందంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలన్నీ నిరాధారమైనవి. ప్రజా క్షేత్రంలో ఉన్నప్పుడు జవాబుదారీతనంతో మాట్లాడటాన్ని రాహుల్ నేర్చుకోవాలి. సీపీఎం-బీజేపీ మధ్య సీక్రెట్ డీల్ కుదిరిందంటూ కాంగ్రెస్ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ చేసిన వ్యాఖ్యలన్నీ అవాస్తవాలు. కాంగ్రెస్ నుంచే బీజేపీలోకి ఎక్కువగా ఫిరాయింపులు జరుగుతున్నాయన్న విషయాన్ని వేణుగోపాల్ గుర్తుంచుకోవాలి. బీజేపీ ఎంపీల్లో దాదాపు 30 శాతం మంది కాంగ్రెస్ నుంచి వెళ్లిన వాళ్లే ఉంటారు. కాంగ్రెస్‌లో ఏం జరుగుతోందో వేణుగోపాల్ ఆలోచించుకుంటే మంచిది" అని కేరళ సీఎం పినరయి విజయన్ తెలిపారు. "దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను సీబీఐ అరెస్టు చేసినప్పుడు, ఆమ్ ఆద్మీ పార్టీకి కాంగ్రెస్ కానీ, రాహుల్ గాంధీ కానీ అస్సలు సహకారాన్ని అందించలేదు. చివరకు దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ఒంటరిగానే పోటీ చేసింది. ఆనాడు ఆమ్ ఆద్మీ పార్టీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పోటీ చేయడం అంటే, బీజేపీకి మద్దతు ఇచ్చినట్టు కాదా? కేంద్రంలోని బీజేపీ సర్కారుకు వ్యతిరేకంగా కేరళలో మేం నిర్వహించిన నిరసన కార్యక్రమాలకు కాంగ్రెస్, యూడీఎఫ్ కూటమి నేతలనూ ఆహ్వానించాం. కానీ వాళ్లు మా ఆహ్వానాలను తిరస్కరించారు. యావత్ కేరళ రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై మేం నిర్వహించిన నిరసన కార్యక్రమాల్లోనూ కాంగ్రెస్, యూడీఎఫ్ నేతలు పాల్గొనకపోవడం దారుణం" అని సీఎం విజయన్ చెప్పారు.

"శబరిమల అయ్యప్ప ఆలయంలోకి మహిళల ప్రవేశంపై మేం ఇకపైనా జాగ్రత్తతో కూడిన సంప్రదింపుల వైఖరినే అవలంబిస్తాం. ఎందుకంటే ఆచారాలు, సంప్రదాయాలతో ముడిపడిన ఇలాంటి సున్నితమైన అంశాల్లో కొన్ని షరతులను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. వీటిపై ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం కంటే పండితులు, మేధావులు, సామాజిక సంస్కర్తలతో చర్చించడం మంచిది" అని ముఖ్యమంత్రి విజయన్ పేర్కొన్నారు. "కేరళను కుదిపేసిన ఆకస్మిక వరదలకు మానవ తప్పిదాలే కారణమంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే మ్యాథ్యూ కుజల్ నాధన్ చేసిన ఆరోపణలు తప్పు. ఆ వరదలు మనుషుల వల్ల కాదు, కేవలం సహజ కారణాలతోనే సంభవించాయి. నిపుణులు కూడా ఈవిషయాన్ని స్పష్టంగా గుర్తించారు.

# రాహుల్ బాబా విను- బీజేపీ అధికారంలోకి రాగానే - దేశం నుంచి చొరబాటుదారులను వెనక్కి పంపిస్తాం: అమిత్ షా

: అసోం ఎన్నికల ప్రచారంలో ఉన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కాంగ్రెస్‌పై, రాహుల్ గాంధీపై విమర్శల వర్షం కురిపించారు. అసోంను చొరబాటుదారుల ఆధిపత్య ప్రాంతంగా మారనివ్వమని ఆయన తేల్చిచెప్పారు. అసోంలోని పథర్‌కండిలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న అమిత్ షా, ప్రతిపక్షాలపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "రాహుల్ బాబా ఇది స్పష్టంగా విను. అసోంను చొరబాటుదారుల అడ్డాగా మారనివ్వం. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం విపక్షాలు ఇన్నాళ్లు చొరబాటుదారుల పట్ల ఉదాసీనంగా ఉన్నాయి. ఇప్పటికే చొరబాటుదారులను గుర్తించాం. బీజేపీ అధికారంలోకి రాగానే వారిని ఒక్కొక్కరిగా ఏరిపారేస్తాం."

– అమిత్ షా, కేంద్ర హోంమంత్రి

'సీఏఏ గురించి మాట్లాడినప్పుడల్లా కాంగ్రెస్ అడ్డుకుంటోంది. కుట్రపూరితంగా ఈ ప్రాంతాన్ని చొరబాటుదారుల జోన్‌గా మార్చాలని వారు చూశారు. 1950 నాటి వలసదారుల బహిష్కరణ చట్టాన్ని రద్దు చేసి, 1983లో ఐఎండీటీ చట్టాన్ని తీసుకువచ్చారు. తద్వారా చొరబాటుదారులకు రక్షణ కల్పించారు. అసోం, బంగాల్, త్రిపురల్లో బీజేపీ-ఎన్‌డీఏ ప్రభుత్వాలు ఉంటేనే ఈ అక్రమ చొరబాటులు పూర్తిగా ఆగుతాయి. తద్వారా స్థానికులకు ఉద్యోగాలు, రేషన్, జీవనోపాధి కలుగుతాయి' అని అమిత్ షా అన్నారు. మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యలపై ఆగ్రహం

మరోవైపు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఇటీవల గుజరాత్‌ను నిరక్షరాస్యుల ప్రాంతంగా అభివర్ణించడాన్ని అమిత్ షా తీవ్రంగా ఖండించారు. "దయానంద సరస్వతి, మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభ బాయి పటేల్, విక్రమ్ సారాభాయ్, ప్రధాని నరేంద్ర మోదీ లాంటి మహానుభావులను అందించిన గుజరాత్‌ను నిరక్షరాస్యులని పిలవడానికి మీకు ఎంత ధైర్యం? ఇలా అన్నందుకు కాంగ్రెస్ నేతలు సిగ్గుపడాలి" అని అమిత్ షా ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే 'ఆర్ఎస్ఎస్‌ను, బీజేపీలను పాములు అని, వాటిని చంపాలి' అని ఖర్గే చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. 'ఖర్గే, ఈ వేదికపై వచ్చి చుట్టూ చూడండి. వేలాది మంది బీజేపీ, ఆర్ఎస్ఎస్ సభ్యులు మీ ముందే ఉంటారు' అని పేర్కొన్నారు. మరోవైపు రాహుల్ గాంధీ కాంగ్రెస్ నాయకత్వం చేపట్టినప్పటి నుంచి, ఆ పార్టీ నేతల బహిరంగ ప్రసంగాలు, ప్రమాణాలు పడిపోయాయని షా అన్నారు.

ఇక బంగాల్‌లో ఈసారి 'పరివర్తన' (మార్పు) అనివార్యమని అమిత్ షా పేర్కొన్నారు. ఆ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే, చొరబాటుదారులందరినీ, వారి దేశాలకు తిరిగి పంపిస్తామని ఆయన ప్రకటించారు.

అసోంలోని పాతార్‌కండిలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రసంగిస్తూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. అసోం బరాక్ వ్యాలీలో కాంగ్రెస్ అక్రమ వలసదారులకు ఆశ్రయం కల్పించిందని, తద్వారా శ్రీభూమి, సిల్చార్, కాచార్ జిల్లాలలో వారి ప్రాబల్యం పెరిగేలా చేసిందని ఆయన ఆరోపించారు. పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) అమలులోకి వస్తే, అక్రమ చొరబాటుదారులు ఎవ్వరూ రాష్ట్రంలో ఉండలేరని తెలిసి, కాంగ్రెస్ దానిని వ్యతిరేకిస్తోందని ఆయన విమర్శించారు. ఇక అసోంలోని 'జాతి' (సమాజం), 'మాటి' (భూమి), 'భేటీ' (పునాది)లను రక్షించడానికి బీజేపీ కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు.

రాహుల్ గాంధీపై విమర్శలు చేస్తూ, ప్రాంతీయ భావాలపై ఆయనకు ఉన్న అవగాహనను అమిత్ షా ప్రశ్నించారు. కరీంగంజ్ పేరును బీజేపీ శ్రీభూమిగా మార్చిందని ఆయన గుర్తు చేస్తూ, ఇటలీ మూలాలు ఉన్నవారికి ఈ పేరు మార్పు ప్రాముఖ్యత గురించి ఎలా తెలుస్తుందని ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీ అస్సామీ, బంగాలీ భాషలకు క్లాసికల్ లాంగ్వేజ్ హోదా కల్పించారని ఆయన పేర్కొన్నారు. కాగా, అసోం అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 9న ఒకే దశలో జరగనున్నాయి. ఎన్నికల ఫలితాలు 2026 మే 4న వెలువరించనున్నారు.

# బంగాల్‌పై కన్నేస్తే పాకిస్థాన్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలుసు : రాజ్‌నాథ్ సింగ్

కోల్‌కతాపై దాడి చేస్తామంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్‌కు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. పాకిస్థాన్ రెండు భాగాలుగా విడిపోయినప్పుడు వారు పర్యవసానాలను అనుభవించారని ఎద్దేవా చేశారు. కాబట్టి ఆయన అలాంటి రెచ్చగొట్టే ప్రకటనలు చేయకూడదని సూచించారు. వారు బంగాల్‌పై కన్నేస్తే పాకిస్థాన్ ఎన్ని భాగాలుగా విడిపోతుందో ఆ దేవుడికే తెలుసని వ్యాఖ్యానించారు. "పాకిస్థాన్ రక్షణ మంత్రి అలాంటి రెచ్చగొట్టే ప్రకటన చేసి ఉండకూడదు. 55 ఏళ్ల క్రితం పాకిస్థాన్ రెండు భాగాలుగా విడిపోయినప్పుడు వారు దాని పర్యవసానాలను అనుభవించారు. వారు ఇప్పుడు బంగాల్‌పై కన్నేస్తే, ఈసారి పాకిస్థాన్ ఎన్ని భాగాలుగా విడిపోతుందో దేవుడికే తెలియాలి." ఈ క్రమంలోనే 55 ఏళ్ల క్రితం పాకిస్థాన్ రెండుగా విడిపోయిన విషయాన్ని రాజ్‌నాథ్ ప్రస్తావించారు. 1971లో జరిగిన యుద్ధంలో తూర్పు పాకిస్థాన్ నుంచి విడిపోయి బంగ్లాదేశ్ స్వతంత్ర దేశంగా ఏర్పడింది. ఆ సమయంలో బంగ్లాదేశ్‌కు భారత సైన్యం అండగా నిలిచింది. అప్పట్లో పాక్ ఎన్నో పర్యవసానాలు ఎదుర్కొందని రాజ్‌నాథ్ గుర్తుచేశారు. ఈ సందర్భంగా రెండు పొరుగుదేశాల మధ్య ఉద్రిక్తతలను పెంచే ప్రకటనలు చేయవద్దని ఇస్లామాబాద్‌కు వార్నింగ్ ఇచ్చారు. మరోవైపు ఈ ఘటనపై టీఎంసీ కూడా కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేసింది. కోల్‌కతాపై దాడి చేస్తామని పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ బహిరంగంగా బెదిరించడాన్ని ఖండించే ధైర్యం లేదని ఆరోపించింది. ఎన్నికల సభలో మాట్లాడిన ఎంపీ అభిషేక్ బెనర్జీ, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "56 అంగుళాల ఛాతీ గల ప్రధానమంత్రి, ఆయన హోం మంత్రి ఓట్ల ప్రచారంలో ఎంతగా మునిగిపోయారంటే బంగాల్‌పై జరుగుతున్న ప్రత్యక్ష దురాక్రమణ బెదిరింపులకు స్పందించడానికి వారికి సమయం లేదు. పాకిస్థాన్ రక్షణ మంత్రి కోల్‌కతాపై దాడి చేస్తామని బహిరంగంగా బెదిరించారు. అయినా భారత యూనియన్‌లోని ఒక రాష్ట్రంపై, సార్వభౌమాధికారంపై జరిగిన ఈ ఘోరమైన దాడిని ఖండించే ధైర్యాన్ని నరేంద్ర మోదీకీ, అమిత్ షా గానీ లేదు. వారికి బంగాల్ ప్రజల ప్రాణాలు ఏమాత్రం లెక్కలేనట్టుగా ఉన్నాయి. వీరిద్దరు చాలా పిరికివాళ్లు. వారికి కనీసం కొద్దిపాటి ధైర్యం ఉన్నా, పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్‌ను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి కేంద్ర బలగాలకు, బీఎస్ఎఫ్‌కు, భారత సైన్యానికి పూర్తి స్వేచ్ఛనివ్వాలి. నరేంద్ర మోదీకి ఆ ధైర్యం ఉందా? అమిత్ షాకు ఆ ధైర్యం ఉందా? రాజ్‌నాథ్ సింగ్‌కు ఆ ధైర్యం ఉందా?" అని ఆయన ప్రశ్నించారు.

## ఇరాన్‌కు ట్రంప్ రెండు వారాల గడువు- కాల్పుల విరమణకు గ్రీన్ సిగ్నల్

ఇరాన్‌తో ఒప్పందం కోసం విధించిన గడువును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో రెండు వారాలు పొడిగించారు. అలాగే రెండు వారాలపాటు దాడులు నిలిపివేయనున్నట్లు ప్రకటించారు. రెండురోజుల గడువు ముగియటానికి దాదాపు రెండు గంటల ముందు ఈ మేరకు ట్రూత్ సోషల్‌లో ఓ పోస్టు పెట్టారు. ట్రంప్ తాజా నిర్ణయంతో ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భయాలకు తాత్కాలికంగా తెరపడింది. అటు ఇజ్రాయెల్ కూడా రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందానికి అంగీకారం తెలిపింది. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్‌లు తనతో చర్చలు జరిపారని, ఇరాన్‌పై దాడులు నిలిపివేయాలని తనను కోరారని ట్రంప్ తెలిపారు. అలాగే, హర్మూజ్ జలసంధిని పూర్తిగా, తక్షణమే, సురక్షితంగా తెరవడానికి ఇరాన్ అంగీకరించాలనే షరతుకు లోబడి, రెండు వారాలపాటు దాడులను నిలిపివేయడానికి అంగీకరించినట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఇది ఇరువైపులా వర్తించే కాల్పుల విరమణ అవుతుందని ట్రంప్ తెలిపారు. ఇప్పటికే సైనిక లక్ష్యాలను తాము దాదాపు చేరుకోవడం వల్ల కూడా ఈ నిర్ణయం తీసుకోవటానికి మరో కారణమని ట్రంప్ వెల్లడించారు. ఇరాన్ తమకు 10 సూత్రాల ప్రతిపాదనను పంపిందని ట్రంప్ ఈ సందర్భంగా తెలిపారు. ఆ ప్రతిపాదనను చర్చలు జరపడానికి ఆచరణీయమైన ప్రాతిపదిక అని భావిస్తున్నట్లు వివరించారు. గతంలోని వివిధ వివాదాస్పద అంశాలన్నిటిపై ఇప్పటికే అమెరికా-ఇరాన్ మధ్య అంగీకారం కుదిరిందని ట్రంప్ తెలిపారు. కానీ ఈ రెండు వారాల వ్యవధి ఒప్పందాన్ని ఖరారు చేయడానికి వీలు కల్పిస్తుందని ఆకాంక్షించారు. అమెరికా అధ్యక్షుడిగా, మధ్యప్రాచ్య దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తూ, ఈ దీర్ఘకాలిక సమస్య పరిష్కారానికి చేరువవ్వడం గౌరవంగా భావిస్తున్నానని వెల్లడించారు.

## దేశం కోసం నేను, నా ప్రజలు ప్రాణత్యాగానికి సిద్ధం: ఇరాన్ అధ్యక్షుడు

ఇరాన్ రక్షణ కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఆ దేశ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ అన్నారు. దేశానికి చెందిన 14 మిలియన్లకు పైగా ఇరాన్ ప్రజలతో పాటు తానూ దేశం కోసం ప్రాణాలను త్యాగం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చినట్లు తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. కాల్పుల విరమణకు పలు దేశాలు మధ్యవర్తిత్వం వహిస్తోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఏదేమైనా పోరాటాన్ని ఆపే ప్రసక్తి లేదని అన్నారు. ఇరాన్ కోసమే నిలబడ్డాను, ఇక ముందు కూడా నిలబడతానని పేర్కొన్నారు. ఇరాన్ హర్మూజ్ జలసంధిని తెరవకపోతే ఆ దేశంలోని అనేక స్థావరాలను, మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుంటామని ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈసారి డెడ్‌లైన్ పొడిగింపు ఉండదని, ఇరాన్‌ను తమ బలగాలు ఒక్క రాత్రికే తుడిచి పెట్టేయగలవని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఇరాన్ అధ్యక్షుడు ధీటుగా స్పందించారు. అమెరికా తాత్కాలిక ఒప్పందాలకు అంగీకరించబోమని, తమ శాశ్వత డిమాండ్లు అంగీకరించాలని చెబుతోంది. తాను, తమ దేశ ప్రజలు ప్రాణత్యాగాలకు కూడా సిద్ధమని ఇరాన్ అధ్యక్షుడు ప్రకటించడం చూస్తుంటే పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## 200 యూట్యూబ్ చానళ్లను బీఆర్ఎస్ కొనుగోలు చేసింది: జూపల్లి కృష్ణారావు

అక్రమంగా గడించిన వేల కోట్ల రూపాయలతో బీఆర్ఎస్ పార్టీ ఏకంగా 200 యూట్యూబ్ ఛానెళ్లను కొనుగోలు చేసి, ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తోందని మంత్రి జూపల్లి కృష్ణారావు మండిపడ్డారు. సోషల్ మీడియా, యూట్యూబ్ వేదికగా బీఆర్ఎస్ బురదజల్లుతోందని, వీటిని కాంగ్రెస్ కార్యకర్తలు దీటుగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.

కేవలం ఇంట్లో కూర్చుంటే అధికారం రాదని, 'మంత్రాలకు చింతకాయలు రాలవు' అనే నిజాన్ని గుర్తించి ఫీల్డ్‌లోకి వెళ్లి పని చేయాలని సూచించారు. 2029లో రాహుల్ గాంధీని ప్రధానిని చేసేందుకు, రాష్ట్రంలో పార్టీని నిలబెట్టేందుకు ప్రతి కార్యకర్త రోజుకు ఒక గంట సమయం కేటాయించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

## లష్కరే తొయిబా ముఠాను పట్టుకున్న పోలీసులు- 16 ఏళ్లుగా పరారీలో ఉన్న పాక్ ఉగ్రవాది అరెస్ట్

పాటు శ్రీనగర్‌కు చెందిన ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాది అబ్దుల్లా అలియాస్ అబు హురైరా 16 ఏళ్లుగా తప్పించుకొని తిరుగుతున్నారని అధికారులు తెలిపారు. అతడు జమ్ముకశ్మీర్ వెలుపలకు లష్కరే తోయిబాను విస్తరించాడని వెల్లడించారు.

పాక్‌కు చెందిన మరో ఉగ్రవాది ఉస్మాన్ అలియాస్ కుబైబ్‌ను ఈనెల 6న అదుపులోకి తీసుకున్నామని చెప్పారు పోలీసులు. వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్‌తో అతడికి సంబంధముందని తెలిపారు. జమ్ముకశ్మీర్, రాజస్థాన్, హరియాణాలోని 19 ప్రాంతాల్లో సోదాలు జరిపి, ఆయుధాలు, నకిలీ గుర్తింపు పత్రాలను స్వాధీనం చేసుకున్నామని వివరించారు. ఇతర రాష్ట్రాల చిరునామాలతో ఉన్న నకిలీ పత్రాలను ఉపయోగించి నిందితులు దేశవ్యాప్తంగా సంచరిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితుల్లో ఒకరు నకిలీ పత్రాలతో విదేశాలకు కూడా వెళ్లొచ్చినట్లు కనుగొన్నారు. గత నెల 31న శ్రీనగర్‌కు చెందిన నకీబ్ భట్ పోలీసులకు పట్టుబడటంతో ఈ భారీ కుట్ర వెలుగులోకి వచ్చింది. అతడు ఇచ్చిన సమాచారంతో మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వీరు పాకిస్థాన్ ఉగ్రవాదులకు ఆశ్రయంతో పాటు ఆర్థిక సహకారం అందించేవారని పోలీసులు తెలిపారు. ఈ నెట్‌వర్క్, ఉగ్రవాదులకు తలదాచుకోవడానికి స్థావరాలు, ఆర్థిక సహాయం అందించడంలో కీలక భాగమని అధికారులు తెలిపారు. అయితే, దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయని అధికారులు చెప్పారు. అదనపు సహచరులు, ఆర్థిక సహాయకులు, మధ్యవర్తులు, రహస్య స్థావరాలు, అంతర్రాష్ట్ర సంబంధాలను గుర్తించేందుకు దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు. అదేవిధంగా, శ్రీనగర్, ఇతర నగరాల్లోని వివిధ ప్రాంతాల్లోని అనేక రహస్య స్థావరాల నుంచి పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. వీటిలో మూడు ఏకే-47 రైఫిళ్లు, ఏకే-క్రింకోవ్ రైఫిల్, పిస్టళ్లు, హ్యాండ్ గ్రెనేడ్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, గాడ్జెట్లు దొరికాయని అధికారులు తెలిపారు. వాటితో పాటు, అబ్దుల్లా, ఉస్మాన్‌ల నుంచి ఇతర రాష్ట్రాల చిరునామాలతో ఉన్న నకిలీ పత్రాలను కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. అదేవిధంగా, పండాచ్ ప్రాంతానికి చెందిన నఖీబ్ భట్‌ను అనే వ్యక్తి ఒక పిస్టలు, ఇతర ఆయుధాలతో పట్టబడ్డాడు. అయితే, తాను లష్కరే తోయిబాలో సభ్యుడినని, జకూరాకు చెందిన తన మరో సహచరుడు ఆదిల్ రషీద్ నుంచి ఆయుధాలు మందుగుండు సామగ్రిని సేకరించినట్లు విచారణలో తేలిందని చెప్పారు. అంతేకాదు, అతను విదేశీ ఉగ్రవాదులకు కూడా మద్దతు ఇచ్చాడని అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా, గతేడాది నవంబర్‌లో జరిగిన ఎర్రకోట పేలుడుకు సంబంధించి ఉగ్రనెట్‌వర్క్‌ను కూడా పోలీసులు ఛేదించారు. నిందితుల్లో ఒకరైన అల్ ఫలాహ్ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ ఉమర్ ఉన్ నబీగా పోలీసులు గుర్తించారు. నవంబర్ 10న ఎర్రకోట వెలుపల పేలుడు పదార్థాలతో నిండిన కారును నడుపుతూ వెళ్లి డజనుకు పైగా ప్రజలను చంపాడు. అతను గతంలో 2016, 2018లో ఉగ్రవాద గ్రూపుల్లో చేరడానికి విఫల ప్రయత్నాలు చేశాడని అధికారులు తెలిపారు. అతనితో మరికొంతమందిని కూడా పోలీసులు గుర్తించారు. అయితే, ఎర్రకోట వద్ద పేలుడు ఘటనపై ఎన్ఐఏ దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ దాడి వెనక జైషే మహ్మద్ హస్తం ఉన్నట్లు దర్యాప్తులో గుర్తించారు అధికారులు. ఎర్రకోట వద్ద ఆత్మాహుతి చేసుకున్న డాక్టర్ ఉమర్ నబీకి సంబంధించి ఓ వీడియోను స్వాధీనం చేసుకున్నారు. అందులో భారత్‌వ్యాప్తంగా ఆత్మాహుతి దాడులకు ఈ ముఠా కుట్రలు పన్నినట్లు తేలింది.

## ఎన్నికలు ఎప్పుడొచ్చినా కాంగ్రెస్ పార్టీ సింగిల్ డిజిట్‌కు పరిమితం: హరీశ్ రావు

ఎన్నికలు ఎప్పుడొచ్చినా కాంగ్రెస్ పార్టీ గెలవబోదని, సింగిల్ డిజిట్‌కు పరిమితమవుతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. పరిగి ఇండస్ట్రియల్ పార్క్ బాధితులను కలవడానికి బయలుదేరడంతో పోలీసులు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు సహా పలువురు బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేశారు. శంషాబాద్ పోలీసు స్టేషన్‌కు తరలించిన పోలీసులు, ఆ తర్వాత వారిని విడుదల చేశారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ మరోసారి అధికారంలోకి వస్తుందని, తాను మళ్లీ ముఖ్యమంత్రి అవుతానని రేవంత్ రెడ్డి పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కనీసం ప్రతిపక్ష హోదా కూడా రాదని వ్యాఖ్యానించారు. గత రెండున్నరేళ్ల పాలనలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సింగిల్ డిపాజిట్‌కు పరిమితమవుతుందని అన్నారు.

# అక్రమంగా రేషన్ బియ్యం తరలింపు, 26 క్వింటాళ్లు స్వాధీనం,

**ఎల్బీనగర్,నాగోల్, ఏప్రిల్ 07,తేహల్కాప్రతినిధి మురళీమోహన్ గౌడ్.** పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగులోకి వచ్చింది. అప్రమత్తంగా వ్యవహరించిన నాగోల్ పోలీసులు వాహన తనిఖీల్లో భాగంగా 26 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని నిందితుడిని అరెస్ట్ చేశారు. నాగోల్ పోలీస్ స్టేషన్ సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ తెలిపిన వివరాల ప్రకారరౌ ఉమ్మడి నల్లగొండ జిల్లా తుర్కపల్లి మండలం పెన్ పహాడ్ గ్రామానికి చెందిన రవి నాయక్ అనే వ్యక్తి టీఎస్ 30 టీఏ 4286 నంబర్ గల టాటా ఏస్ వాహనంలో భారీగా రేషన్ బియ్యాన్ని అక్రమంగా శంషాబాద్ ప్రాంతానికి తరలిస్తున్నాడు. ఈ నేపథ్యంలో మంగళవారం నాగోల్ చౌరస్తా వద్ద ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాధారణ వాహనాల తనిఖీలలో భాగంగా సంబంధిత వాహనంపై అనుమానం కలగడంతో



పోలీసులు దానిని ఆపి తనిఖీ చేశారు. తనిఖీలలో వాహనంలో పెద్ద మొత్తంలో రేషన్ బియ్యం నిల్వ ఉంచి తరలిస్తున్నట్లు గుర్తించారు.పరిశీలనలో భాగంగా వాహనంలో సుమారు 26 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉన్నట్లు శంషాబాద్ ప్రాంతంలోని ఇటుక బట్టీల లో పనిచేసే కూలీలకు విక్రయించేందుకు వెళుతున్నట్లు నిర్ధారించినట్లు సిఐ పేర్కొన్నారు. ప్రభుత్వం పేదలకు సరఫరా చేసే ఈ బియ్యాన్ని అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలించి లాభాపేక్షతో విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీసులు భావిస్తున్నారు.ఈ ఘటనపై నిందితుడిపై 7 ఈసీ పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేసిన పోలీసులు, స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని పౌరసరఫరాల శాఖ అధికారులకు అప్పగించారు. అనంతరం నిందితుడిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు.ఇలాంటి అక్రమ రవాణాలపై ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు కూడా అనుమానాస్పదంగా రేషన్ సరుకుల తరలింపు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు.

# రాధాకృష్ణ చెత్త పలుకు...నీచానికి పరాకాష్ట

## --- నీది కొత్త పలుకు కాదు.. చెత్త పలుకు..

**---ఏబీఎన్ రాధాకృష్ణ పై మండిపడ్డ మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి.**

**మంత్రాలయం తెహెల్కా న్యూస్ :** ఏబీఎన్ రాధాకృష్ణ కొత్త పలుకు లో అత్యంత దిగజారి వైఎస్సార్సీపీ నేత లు, నాయకుల కుటుంబాలు, వారి భార్య ల గురించి మాట్లాడటం ఆయన నీచ బుద్ధి కి నిదర్శనమని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాధాకృష్ణ నీచమైన చరిత్ర గురించి అందరికీ తెలుసని అలాంటి నువ్వు మహిళల గురించి మాట్లాడటం సిగ్గు చేట్టన్నారు. నీ మీద వచ్చిన విమర్శలకు ఏ రోజైనా సమాధానం చెప్పే ధైర్యం ఉందా? అని ప్రశ్నించారు. ఎన్టీఆర్ నుంచి పార్టీ ని గుర్తు ను డబ్బు ను లాక్కోవడంలో చంద్రబాబు కి బ్రోకర్ వ్యవహరించిన రాధా కృష్ణ చరిత్ర అందరికీ తెలుసునని చెప్పారు.



--- మావిగన్ తో అమరావతి కోటకు బీటలు..... జగన్ ప్లాన్ బీ గా ప్రతిపాదించిన మావిగన్(మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు) కారిడార్ తో కూటమి నేతల అవినీతి కోటలు బద్దలవుతున్నాయని చెప్పారు. ఆ భయంతోనే ఎల్లో మీడియా జుగుప్సాకరంగా వ్యక్తిత్వహననానికి దిగుతోందని మండిపడ్డారు. రాష్ట్ర రాజధాని పై ప్లాన్ బీ గా జగన్ ప్రతిపాదించిన మావిగన్ పై రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా చర్చ జరుగుతోందని ఇది చూసి ఓర్వలేక చంద్రబాబు తన ఎల్లో ముఠాను రాక్షసుల్లా రంగంలోకి దించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల దృష్టి మళ్ళించాలని కోట్లాది రూపాయలు ఖర్చు చేసి సోషల్ మీడియా లో నెగిటివ్ ట్రోలింగ్ చేయిస్తున్నారన్నారు. రాజధాని పేరు తో కూటమి కోట్ల రూపాయలు దోచుకోని దాచుకోవడం కోసమని మావిగన్ తప్పు దొవ పట్టించేందుకు ఏబిఎన్ ఇలాంటి నీచ వ్యాఖ్యలు చేయడం సరికాదని వెంటనే క్షమాపణ చెప్పకపోతే ప్రజలు, మహిళలు నడి రోడ్డు మీద బుద్ధి చెప్పాల్సి వస్తుందని ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి గారు హెచ్చరించారు.

# వర్షపునీటి అవుట్‌లెట్ విస్తరణ పనులలో వేగం పెంచాలి.

**--గడ్డిఅన్నారం డివిజన్ లో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పర్యటన.**

**ఎల్.బి.నగర్,గడ్డిఅన్నారం, ఏప్రిల్ 07,తేహల్కా ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.** ఎల్.బి.నగర్ శాసనసభ్యులు. దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల వినతి మేరకు అట్టి కాలనీ నందు పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ కమలానగర్ రోడ్ నం.5 నందు వున్నా ఇన్‌స్టిట్యూట్ వద్ద జరుగుతున్న వర్షపునీటి అవుట్‌లెట్ విస్తరణ పనుల సమయంలో కమలానగర్ ప్రాంతంలోని అనధికార డ్రైనేజ్,ఎలక్ట్రికల్ మరియు నీటి కనెక్షన్లు కలపబడిన విషయం గుర్తించబడింది అని



తెలిపారు.దీనితో ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు.అందువల్ల అట్టి సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు మరియు పనులను వేగవంతం చేయాలని కోరారు.అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే అధికారులచే మాట్లాడడం జరిగింది అని తెలిపారు.అతి త్వరలోనే పనులు ప్రారంభించడం జరుగుతుంది అని తెలిపారు.అలాగే బాక్స్ డ్రైన్స్ పనులు అతి త్వరలోనే చేపట్టడం జరుగుతుందని హామీ ఇచ్చారు.ఇట్టి కార్యక్రమంలో సీనియర్ భారస నాయకులు బిచినేపల్లి వెంకటేశ్వరరావు,రమేష్ ముదిరాజ్,గడ్డిఆన్నారం డివిజన్ మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్,శ్రీశైలం యాదవ్,గండి సన్నీయాదవ్,నర్సింహా రావు,ఆనంద్,ప్రకాష్,గోపాల్,శ్రీనివాస్,ప్రభాకర్ చారి,రాము,ప్రదీప్,విక్కీ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ గిరి అష్టలక్ష్మీ దేవాలయ నూత న కమిటీ ప్రమాణ స్వీకారం.

**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:** సురేంద్రపురి ఎదురుగా ప్రతిష్టత్మ కంగా భారీ ఎత్తున నిర్మాణం జరు గుతున్న శ్రీగిరి అష్టలక్ష్మి దేవాల య 2026-28 పర్యాయం నూత న కమిటీ ప్రమాణ స్వీకారం మంగళవారం ఘనంగా జరిగింది.ఛైర్పర్సన్ గా యాద మంజుల అ శోక్ గుప్త ప్రధాన కార్యదర్శి గందే సౌజన్య ప్రేమ్ గాంధీ, కోశాధికారి గా పల్లెర్ల మాదవి నవీన్ లతో పాటు 20మంది వైస్ చైర్మనులుగా 20 మంది జాయింట్ సెక్రెటరీలుగా 20 మంది కార్యవర్గ సభ్యులుగా ప్రమాణం చేశారు.ఈ సందర్భంగా వ్యవస్థాపకులు యాద అశోక్ గుప్త మాట్లాడుతూ ప్రముఖ పీఠధిపతులు చే జూన్ 25వ తేదీన విగ్రహాల ప్రతిష్టలు జరుగుతాయని తెలిపారు.



# మహనీయుల జయంతి ఉత్సవా లను జయప్రదం చేద్దాం. బైక్ స్టిక్క రును ఆవిష్కరించిన ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్.

**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:** మహనీయుల జయంతి ఉత్సవా లను జయప్రదం చెయ్యాడం కో సం బైక్ స్టికర్ ను సుపర్డెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ ఆకాంక్ష్ యాదవ్ ఆవి ష్కరించి బైక్ లకు స్టికర్ ని అతి కించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ... మహనీయుల జయంతి ఉత్సవా లో భాగంగా,ఏప్రిల్14న భీమ్ యాత్రను సమరస్యపూర్వహక వాతావరణంలో ప్రశాంతంగా నిర్వ హించాలని ఇందు కోసం నిర్వహ కులు మంచి కార్యచరణతో ముం దుకెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బట్టు రామచం ద్రయ్య,బర్రె జహంగీర్,బండారు రవివర్ధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖ బాబు రావు,సురు పంగా శివలింగం,దుబ్బ రామకృష్ణ ఇటుకల దేవేందర్,కర్తల శ్రీనివాస్,



కుతడి సురేష్,నాగరంశంకర్,కారు పటి రాజు,కనుకుంట్ల రమేష్ కోటి, బండారు శివశంకర్,బండారు జ హంగీర్,గోపే



బాబు,క్యాసాగళ్ల చందు,వీణ కరీం,గాయపక శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి తిరుకళ్యాణ మహోత్సవం.



**ఎల్.బి.నగర్,ఏప్రిల్ 07,తేహల్కా ప్రతినిధి పల్లపు విగ్నేష్.** లింగోజిగూడ డివిజన్ పరిధిలోని గ్రీన్ పార్క్ కాలనీ నందు శ్రీ పద్మావతీ గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానములో (18వ) వార్షిక శ్రీవారి తిరుకళ్యాణ మహోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ మరియు ఎల్బినగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.

## 22వ వార్డు అభివృద్ధికి ప్రత్యేక ని ధులు కేటాయించాలని ఎమ్మెల్యే ని కోరిన కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్.



**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:** స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని వారి నివాసంలో కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్ కలిసి 22వ వార్డు పరిధిలో 300మీటర్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజి మరియు కొన్ని చోట్ల సిసి రోడ్లు మంజూరు చేయాలనీ వినతిపత్రం అందజే యడం జరిగింది.
ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిం చి వెంటనే సంబంధిత అధికారు లకు సిఫారసు చేసి,అభివృద్ధి విష యంలో రాజీపడేది లేదని ఎల్లప్పు డు ప్రజల్లో ఉంటూ సమస్యలు ఏ మున్నా తన దృష్టికి తీసుకురావా లని తెలిపారు.

## భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించిన కౌన్సిలర్ భోజన శారద.





**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణం లోని అర్బన్ కాలనీలో కౌన్సిలర్ భోజిన శారద ఉదయ్‌కుమార్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ...పార్టీ సిద్ధాంతాలు,దేశ అభివృద్ధికి బీజేపీ చేస్తున్న సేవలను వివరిం చారు.దేశాభివృద్ధి,ప్రజా సంక్షేమం కోసంకార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యక ర్తలు గుల్లన తిర్మలేశ్,కొదిరిపాక కృష్ణ ఆనంద్ మోహన్(టప్పు),మె డబోయిన ప్రభాకర్,గండ్ల వీరేశం, పాలకురి అంజనేయులు,భిక్షపతి శ్రీనివాస్,సాయి తదితరులుపాల్గొన్నారు

## హనుమాన్ వాడ బస్తి దావఖాన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిప ల్ ఛైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్.







**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:** హనుమాన్వాడలోని బస్తి దావఖా నలో పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేం ద్రంలో ఏర్పాటు చేసినకార్యక్రమం లో పాల్గొన్న పట్టణ మున్సిపల్ ఛైర్మన్ తంగళ్ళ పల్లి శ్రీవాణి రవి కుమార్. ఛైర్మెన్ మాట్లాడుతూ... ప్రజలందరూ వైద్య సదుపాయం ఉపయోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఛైర్మన్ తంగళ్ళప ల్లి శ్రీవాణి రవికుమార్ ని సన్మానిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లుపాశం అమర్ నాథ్,ఎండీ యాస్మిన్,వైద్య సిబ్బంది,వార్డు ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## మీడియా స్వేచ్ఛపై దాడులు ప్రజాస్వామ్యానికి పెను ముప్పు

**మంత్రాలయం టీడీపీ ఇన్చార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి**



**మంత్రాలయం తెహెల్కా న్యూస్ :** మంత్రాలయం టిడిపి ఇన్చార్జి పత్రికా ప్రకటనలో భాగంగా మాట్లాడుతూ రాష్ట్రంలో నిజాలను వెలుగులోకి తీసుకొస్తున్న మీడియా సంస్థలపై దాడులు చేయడం అత్యంత దురదృష్టకరం. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయం ముందు వైసీపీ నాయకులు నిర్వహించిన ఆందోళనలు ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసేచర్యలు.భిన్నాభిప్రాయాలుఉండవచ్చు కానీ మీడియానుబెదిరించడం,కార్యాలయాల్లోకి దూసుకెళ్లేప్రయత్నాలు చేయడంసరైనరాజకీయసంస్కృతికాదు. నిజాలనుప్రశ్నలకుసమాధానాలతోఎదుర్కోవాలి గానీ దౌర్జన్యాలతో కాదు,ప్రజాస్వామ్యంలో మీడియా స్వేచ్ఛను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత.బెదిరింపులు, దాడులతో నిజాన్ని ఆపలేరు. నిజంఎప్పటికీగెలుస్తుందంటూమంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి తెలిపారు.

# బంగారం ధరలు

| | | |
|---|---|---|
| హైదరాబాద్ | ₹13,85,000 | ₹15,08,100 |
| ముంబయి | ₹13,81,000 | ₹15,06,600 |
| న్యూఢిల్లీ | ₹13,82,500 | ₹15,08,100 |



# ఇరాన్ యుద్ధం వేళ బంగారం, వెండి ధరలు ఎందుకు పడిపోతున్నాయి?




ఇరాన్ యుద్ధం వేళ బంగారం, వెండి ధరలు ఎందుకు పడిపోతున్నాయి? ఓహో అసలు కారణాలు ఇవేనా?
+శీశ్రీస, ాఅశ్రీజవతీ ్రాతీఅఎవం: ఇటీవల నుంచి బంగారం, వెండి ధరలు భారీ స్థాయిలో పడిపోతున్నాయి. ఇరాన్ యుద్ధం జరుగుతున్న వేళ పెరగాల్సిన బంగారం, వెండి ధరలు తగ్గిపోవడానికి అసలు కారణాలు ఎన్నో ఉన్నాయి. మరి ఇంత యుద్ధం జరుగుతున్నా ధరలు ఎందుకు పడిపోతున్నాయో తెలుసుకుందాం..సాధారణంగా ప్రపంచంలో యుద్ధ వాతావరణం నెలకొన్నప్పుడు పెట్టుబడిదారులు బంగారాన్ని 'సురక్షితమైన పెట్టుబడి' (ాఖుటవ ఝుజవఅ)గా భావిస్తారు. కానీ ప్రస్తుత ఇరాన్ సంక్షోభంలో పరిస్థితి అందుకు భిన్నంగా కనిపిస్తోంది. రికార్డు స్థాయి గరిష్టాల తర్వాత బంగారం, వెండి ధరలు అకస్మాత్తుగా 22% పడిపోవడం మార్కెట్ వర్గాలను విస్మయానికి గురి చేస్తోంది. సాధారణంగా ప్రపంచంలో యుద్ధ వాతావరణం నెలకొన్నప్పుడు పెట్టుబడిదారులు బంగారాన్ని 'సురక్షితమైన పెట్టుబడి' (ాఖుటవ ఝుజవఅ)గా భావిస్తారు. కానీ ప్రస్తుత ఇరాన్ సంక్షోభంలో పరిస్థితి అందుకు భిన్నంగా కనిపిస్తోంది. రికార్డు స్థాయి గరిష్టాల తర్వాత బంగారం, వెండి ధరలు అకస్మాత్తుగా 22% పడిపోవడం మార్కెట్ వర్గాలను విస్మయానికి గురి చేస్తోంది.

ధరల పతనానికి ప్రధాన కారణాలు: డాలర్ వైపు మొగ్గు: యుద్ధం కారణంగా ముడి చమురు ధరలు పెరిగి ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉంది. ఇలాంటి అనిశ్చిత స్థితిలో పెట్టుబడిదారులు బంగారం కంటే అమెరికన్ డాలర్, బాండ్లపై ఎక్కువ నమ్మకం ఉంచుతున్నారు. ఇది బంగారం ధరలు తగ్గడానికి ప్రధాన కారణమైంది.ధరల పతనానికి ప్రధాన కారణాలు: డాలర్ వైపు మొగ్గు: యుద్ధం కారణంగా ముడి చమురు ధరలు పెరిగి ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉంది. ఇలాంటి అనిశ్చిత స్థితిలో పెట్టుబడిదారులు బంగారం కంటే అమెరికన్ డాలర్, బాండ్లపై ఎక్కువ నమ్మకం ఉంచుతున్నారు. ఇది బంగారం ధరలు తగ్గడానికి ప్రధాన కారణమైంది.

పారిశ్రామిక డిమాండ్ తగ్గడం: వెండి వినియోగంలో 60% పరిశ్రమల నుంచే ఉంటుంది. యుద్ధం వల్ల ప్రపంచ సరఫరా వ్యవస్థ (ాబజూజూశ్రీఎ జష్ట్రఖుఅఅ) దెబ్బతినడంతో పారిశ్రామికంగా వెండికి డిమాండ్ తగ్గింది. ఫలితంగా బంగారం కంటే వెండి ధరల్లోనే భారీ వ్యత్యాసం కనిపిస్తోంది.
పారిశ్రామిక డిమాండ్ తగ్గడం: వెండి వినియోగంలో 60% పరిశ్రమల నుంచే ఉంటుంది.

# వ్యాపారం

## గుడ్‌న్యూస్.. భారీగా తగ్గిన చమురు ధరలు!


## ట్రంప్ ప్రకటన తర్వాత ఏం జరిగిందంటే?



పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తతల మధ్య, ట్రంప్ ఇరాన్‌తో రెండు వారాల కాల్పుల విరమణకు సిద్ధమవడంతో అంతర్జాతీయ చమురు మార్కెట్లు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. హోర్ముజ్ జలసంధి పునఃప్రారంభమే షరతు కాగా, బ్రెంట్, ఔ× ధరలు 100 డాలర్ల దిగువకు పడిపోయాయి. మరిన్ని వివరాలు ఇలా ఉన్నాయి.పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తతల మధ్య కీలక పరిణామంగా డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌తో రెండు వారాల కాల్పుల విరమణకు సిద్ధమని ప్రకటించడంతో అంతర్జాతీయ చమురు మార్కెట్లలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. హోర్ముజ్ జలసంధిని తక్షణమే, సురక్షితంగా తిరిగి ప్రారంభించాలనే షరతుతో ఈ విరమణ ప్రతిపాదన వెలువడింది. ఈ ప్రకటన అనంతరం గ్లోబల్ ఆయిల్ ధరలు ఒక్కసారిగా పడిపోయి బ్యారెల్‌కు 100 డాలర్ల కంటే దిగువకు చేరాయి.బుధవారం ప్రారంభ ట్రేడింగ్‌లో బ్రెంట్ క్రూడ్ ధర సుమారు 13.6 శాతం తగ్గి 94.43 డాలర్లకు పడిపోగా, ఔ× ధర 14.3 శాతం క్షీణించి 96.82 డాలర్ల వద్ద నమోదైంది. ప్రపంచ చమురు సరఫరాలో సుమారు 20 శాతం రవాణా జరిగే హోర్ముజ్ జలసంధి పునఃప్రారంభం జరిగే అవకాశం పెరగడంతో సరఫరా అంతరాయం తగ్గుతుందన్న అంచనాలు ఈ పతనానికి ప్రధాన కారణంగా నిలిచాయి. ముందుగా కఠిన హెచ్చరికలు జారీ చేసిన డొనాల్డ్ ట్రంప్, పరిస్థితులు విషమిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని పేర్కొన్నప్పటికీ, తరువాత తన వైఖరిని సడలించి కాల్పుల విరమణపై సంకేతాలు ఇచ్చారు. మరోవైపు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ ప్రకటన ప్రకారం, తమపై దాడులు నిలిపితే తాము కూడా ప్రతిదాడులను ఆపేందుకు సిద్ధమని తెలిపింది. అలాగే హోర్ముజ్ మార్గంలో రెండు వారాల పాటు సురక్షిత రవాణా కొనసాగించేందుకు సహకరిస్తామని పేర్కొంది.అయితే ఈ సానుకూల సంకేతాల మధ్య కూడా గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్తతలు పూర్తిగా తగ్గలేదు. కొన్ని దేశాలు క్షిపణి, డ్రోన్ దాడుల హెచ్చరికలు జారీ చేయడం, పౌరులను అప్రమత్తంగా ఉండమని సూచించడం పరిస్థితి ఇంకా స్థిరంగా లేదని సూచిస్తోంది. విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఈ తాత్కాలిక శాంతి ఒప్పందం ఉన్నప్పటికీ భవిష్యత్తులో హోర్ముజ్ జలసంధిపై ముప్పు కొనసాగవచ్చు. మార్చి నెలలో యుద్ధ ప్రభావంతో చమురు ధరలు 50 శాతం పైగా పెరిగిన నేపథ్యంలో తాజా పరిణామాలు మార్కెట్లకు కొంత ఉపశమనం కలిగించాయి. అయితే దీర్ఘకాలిక స్థిరత్వం కోసం ఇంకా అనేక అంశాలు పరిష్కారానికి రావాల్సి ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# క్రీడలు

## ఫైనల్‌కు మీనాక్షి, జైస్మీన్.. పురుషుల విభాగంలో మరో ఇద్దరు భారత యువ బాక్సర్లు మీనాక్షి




ఫైనల్‌కు మీనాక్షి, జైస్మీన్.. పురుషుల విభాగంలో మరో ఇద్దరు భారత యువ బాక్సర్లు మీనాక్షి హుడా, జైస్మీన్ లంబొరియా ఏషియన్ బాక్సింగ్ చాంపియన్‌షిప్స్‌లో ఫైనల్స్‌కు దూసుకెళ్లారు. మంగళవారం ఇక్కడ జరిగిన సెమీస్ బౌట్‌లలో ఈ ఇద్దరూ జోరును కొనసాగిస్తూ ప్రత్యర్థులను చిత్తు చేసి పసిడి పోరుకు అర్హత సాధించగా మెన్స్ క్యాటగిరీలోనూ విశ్వనాథ్ సురేశ్, సచిన్ సివాచ్ కూడా ఫైనల్ చేరారు. ఫైనల్‌కు మీనాక్షి, జైస్మీన్.. పురుషుల విభాగంలో మరో ఇద్దరుఉలన్‌బాతర్ (మంగోలియా) : భారత యువ బాక్సర్లు మీనాక్షి హుడా, జైస్మీన్ లంబొరియా ఏషియన్ బాక్సింగ్ చాంపియన్‌షిప్స్‌లో ఫైనల్స్‌కు దూసుకెళ్లారు. మంగళవారం ఇక్కడ జరిగిన సెమీస్ బౌట్‌లలో ఈ ఇద్దరూ జోరును కొనసాగిస్తూ ప్రత్యర్థులను చిత్తు చేసి పసిడి పోరుకు అర్హత సాధించగా మెన్స్ క్యాటగిరీలోనూ విశ్వనాథ్ సురేశ్, సచిన్ సివాచ్ కూడా ఫైనల్ చేరారు. మహిళల 48 కిలలో సెమీస్‌లో మీనాక్షి.. 4-1తో తిప్పచ యొద్వరీ (థాయ్‌లాండ్)ని ఓడించగా జైస్మీన్ (57 కి.) 3-2తో నిగిన ఉక్తమొవ (ఉజ్బెకిస్థాన్)పై పోరాడి గెలిచింది.పురుషుల 60 కి. సెమీస్‌లో సచిన్.. 4-1తో సక్ద రౌమ్తమ్ (థాయ్‌లాండ్)ను చిత్తు చేయగా విశ్వనాథ్ (50 కి.) వరల్డ్ చాంపియన్, ప్రపంచ మొదటి ర్యాంకర్ అయిన కజకిస్థాన్ బాక్సర్ తష్కెంబెపై 5-0తో ఏకపక్ష విజయాన్ని నమోదుచేశాడు. తాజా ప్రదర్శనలతో ఈ టోర్నీలో ఫైనల్ చేరిన బాక్సర్ల సంఖ్య 8 (ఆరుగురు మహిళలు, ఇద్దరు పురుషులు)కు చేరింది. ఇదిలాఉండగా ఆకాశ్ (75 కి.), లోకేశ్ (85 కి.), నరేందర్ (90+ కి.), హర్ష్ చౌదరి (90 కి.) సెమీస్ బౌట్‌లలో ఓడి కాంస్య పతకంతో సంతృప్తి పడ్డారు.

# రాయల్స్ హ్యాట్రిక్.. ముంబైపై ఘన విజయం




రాయల్స్ హ్యాట్రిక్.. ముంబైపై ఘన విజయం ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ వరుస విజయాల జోరు కొనసాగుతున్నది. మంగళవారం జరిగిన పోరులో రాజస్థాన్ 27 పరుగుల తేడాతో ముంబై ఇండియన్స్‌పై ఘన విజయం సాధించింది. తద్వారా ఆడిన మూడు మ్యాచ్‌ల్లో హ్యాట్రిక్ విజయాలతో రాయల్స్ అగ్రస్థానంలోకి దూసుకెళ్లింది. రాజస్థాన్ నిర్దేశించిన 151 పరుగుల లక్ష్యఛేదనలో ముంబై 123/9 స్కోరుకు పరిమితమైంది. గువాహటి : ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ వరుస విజయాల జోరు కొనసాగుతున్నది. మంగళవారం జరిగిన పోరులో రాజస్థాన్ 27 పరుగుల తేడాతో ముంబై ఇండియన్స్‌పై ఘన విజయం సాధించింది. తద్వారా ఆడిన మూడు మ్యాచ్‌ల్లో హ్యాట్రిక్ విజయాలతో రాయల్స్ అగ్రస్థానంలోకి దూసుకెళ్లింది. రాజస్థాన్ నిర్దేశించిన 151 పరుగుల లక్ష్యఛేదనలో ముంబై 123/9 స్కోరుకు పరిమితమైంది. బర్గర్, బిష్ణోయ్, సందీప్ రెండేసి వికెట్లు తీశారు. టాపార్డర్ త్రయం రోహిత్‌శర్మ(5), రికల్టన్(8), సూర్యకుమార్(6)తో సహా కెప్టెన్ హార్దిక్‌పాండ్యా(9), తిలక్‌వర్మ(14) ఘోరంగా విఫలమయ్యారు. వర్షం అంతరాయం కారణంగా సుమారు రెండు గంటలు ఆలస్యంగా ప్రారంభమైన మ్యాచ్‌ను 11 ఓవర్లకు కుదించారు. కాగా ప్రత్యర్థి ఆహ్వానం మేరకు మొదట బ్యాటింగ్ చేసిన రాజస్థాన్.. 11 ఓవర్లకు 3 వికెట్లు కోల్పోయి 150 పరుగులు చేసింది. ఓపెనర్లు యశస్వీ జైస్వాల్ (32 బంతుల్లో 77లి, 10 ఫోర్లు, 4 సిక్సులు) మెరుపు అర్ధ శతకానికి తోడు యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ (14 బంతుల్లో 39, 1 ఫోర్, 5 సిక్సులు) వీరవిహారంతో ఆ జట్టు భారీ స్కోరు సాధించింది.
4, 6, 4, 4, 4.. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన రాయల్స్‌కు తొలి ఓవర్లోనే జైస్వాల్ అందించిన ఆరంభమది. 3.2 ఓవర్లకు కుదించిన పవర్ ప్లేలో జైస్వాల్, వైభవ్ కండల్లో కరెంటు నింపుకుని వచ్చినట్టుగా దొరికిన బంతిని దొరికినట్టుగా బౌండరీ లైన్ దాటించడంతో రాయల్స్ రన్‌రేట్ 20కి తగ్గకుండా సాగింది. ఈ మ్యాచ్‌కు ముందు వైభవ్.. బుమ్రాను ఎలా ఎదుర్కొంటాడనేదానిపై అందరూ ఆసక్తిగా ఎదురుచూడగా అందరి అంచనాలను తలకిందులు చేస్తూ ఈ బీహార్ కుర్రాడు స్టార్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. బుమ్రా, బౌల్ట్‌ను క్లబ్ స్థాయి బౌలర్లుగా మార్చేసి ధనాధన్ సిక్సులతో విరుచుకుపడ్డాడు. బుమ్రా బౌలింగ్‌లో తాను ఎదుర్కొన్న తొలి నాలుగు బంతుల్లో రెండు భారీ సిక్సులు బాదిన అతడు ఆ తర్వాత బౌల్ట్ ఓవర్లోనూ స్కేర్ లెగ్ మీదుగా కళ్లు చెదిరే సిక్స్ కొట్టాడు. శార్దూల్ ఐదో ఓవర్లోనూ 6, 4, 6 దంచిన వైభవ్.. ఆఖరి బంతికి ఎక్స్‌ట్రా కవర్స్ మీదుగా భారీ షాట్ ఆడినా అక్కడే ఫీల్డింగ్ చేస్తున్న తిలక్ వర్మకు చిక్కడంతో ముంబై ఊపిరి పీల్చుకుంది. తొలి వికెట్‌కు ఈ జోడీ 4.6 ఓవర్లలోనే 80 రన్స్ జతచేయడం విశేషం. ఆ తర్వాత జురెల్ (2)ను గజన్‌ఫర్ పెవిలియన్‌కు పంపగా హార్దిక్ 8వ ఓవర్లో బౌండరీతో యశస్వీ వరుసగా రెండో ఫిఫ్టీని పూర్తిచేశాడు. రెండు సిక్సులు, ఒక బౌండరీతో ఊపు మీద కనిపించిన కెప్టెన్ పరాగ్ (20)నూ గజన్‌ఫర్ బోల్తా కొట్టించాడు. శార్దూల్ విసిరిన ఆఖరి ఓవర్లో 18 రన్స్ రాబట్టిన జైస్వాల్.. ఇన్నింగ్స్‌కు అదిరిపోయే ఫినిషింగ్ టచ్ ఇచ్చాడు.11 ఓవర్లలో 151 పరుగుల ఛేదనతో బరిలోకి దిగిన ముంబైకి ఆదిలోనే కోలుకోలేని ఎదురుదెబ్బ తగిలింది. ఆర్చర్ ఇన్నింగ్స్ మొదటి ఓవర్ ఆఖరి బంతికి రికల్టన్‌ను ఔట్ చేసి అదిరిపోయే ఆరంభాన్నిచ్చాడు. భారీ సిక్స్‌తో దూకుడు మీద కనిపించిన రికల్టన్..మరో షాట్ ఆడే ప్రయత్నంలో కీపర్ చేతికి చిక్కాడు. వచ్చి రావడంతోనే తనదైన శైలిలో సిక్స్ కొట్టిన సూర్యకుమార్ ఎక్కువసేపు క్రీజులో నిలువలేకపోయాడు. బర్గర్ బౌలింగ్‌లో బౌండరీ దగ్గర ఆర్చర్ క్యాచ్‌తో రెండో వికెట్‌గా వెనుదిరిగాడు. రెండు పరుగుల తేడాతో రోహిత్‌శర్మ..సందీప్‌శర్మ బౌలింగ్‌లో వికెట్ల ముందు అడ్డంగా దొరికిపోయాడు, బౌలింగ్ మార్పుగా వచ్చిన స్పిన్నర్ రవి బిష్ణోయ్ మూడు బంతుల వ్యవధిలో హార్దిక్‌తో పాటు తిలక్‌ను పెవిలియన్‌కు పంపాడు. దీంతో ముంబై 46 పరుగులకే 5 వికెట్లు కోల్పోయింది. ఆఖర్లో రూథర్‌ఫర్డ్(25), నమన్ ధీర్(25) దూకుడుగా ఆడినా..ముంబై గెలుపు వాకిట నిలువలేకపోయింది.

సంక్షిప్త స్కోర్లు
రాజస్థాన్: 11 ఓవర్లలో150/3 (జైస్వాల్ 77లి, వైభవ్ 39, గజన్‌ఫర్ 2/21, శార్దూల్ 1/36);
ముంబై: 11 ఓవర్లలో 123/9 (రూథర్‌ఫర్డ్ 25, నమన్ 25, బిష్ణోయ్ 2/25, బర్గర్ 2/21)

# పూజా హెగ్డే రూటే సపరేటు..

## బ్యూటీ విత్ బ్రెయిన్

టాలీవుడ్ లో స్టార్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్స్ జాబితాలో పూజా హెగ్డే ముందు వరుసలో ఉంటుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. హీరోయిన్ గా పూజా హెగ్డే హిందీలో మరియు తమిళంలో కూడా ప్రయత్నాలు చేస్తూనే ఉంది. కానీ తెలుగు లో వచ్చినంత సక్సెస్ మరియు పేరు అక్కడ రాలేదు అనే చెప్పాలి.దతెలుగు లో బుట్ట బొమ్మ అంటూ పేరు దక్కించుకున్న మంచి గుర్తింపును సొంతం చేసుకున్న ఈ అమ్మడు ఇండస్ట్రీలో అడుగు పెట్టి ఇన్నాళ్లు అయినా కూడా అందం విషయంలో ఏమాత్రం తగ్గలేదు. తన అందాల ఆరబోతను ఇంకా పెంచడంతో పాటు ఆకట్టుకునే ఫిజిక్ తో మైమరపిస్తూనే ఉంది. పూజా హెగ్డే అందం ను కాపాడుకునేందుకు కాస్త ఎక్కువగానే హోం వర్క్ చేస్తుందట. అందులో భాగంగా పొద్దున్నే లేవగానే పాల మీగడలో పసుపు కలిపి ఆ పేస్ట్ ను ముఖానికి పట్టిస్తుందట. ప్రతి రోజు అలా చేయడం వల్ల ఫేస్ ఎక్కువ గంటలు గ్లో గా కనిపిస్తుందని పూజా హెగ్డే చెప్పుకొచ్చింది.ఇక ఫేస్ యొక్క గ్లో తగ్గకుండా ఉండటానికి తాను కాస్త ఎక్కువగానే తింటాను అంటూ పూజా హెగ్డే చెప్పుకొచ్చింది. ముఖ్యంగా తాను తినే ఆహారంలో కార్బోహైడ్రేట్లు మరియు నెయ్యి ఉండేలా చూసుకుంటాను అంటుంది. సాధారణంగా ఈ రెండింటిని హీరోయిన్స్ మరియు హీరోలు దూరం పెడతారు. బరువు పెరుగుతామనే భయంతో వాటిని తినేందుకు సెలబ్రిటీలు సందేహిస్తారు. కానీ పూజా హెగ్డే మాత్రం బరువు పెరగకుండా జాగ్రత్త పడుతూ కార్బోహైడ్రేట్లు మరియు నెయ్యి తీసుకుంటుందట. తీసుకున్న మేరకు వర్కౌట్స్ చేస్తుందట. మొహంలో గ్లో తగ్గకుండా ఉండటానికి ఇదే ప్రధాన కారణం అంటూ పూజా హెగ్డే చెప్పుకొచ్చింది. ఇక బయటకు వెళ్తే తప్పనిసరిగా సన్ స్క్రీన్ లోషన్ పెట్టుకుంటానని పేర్కొంది. తన అందంను తానే కాపాడుకుంటున్న పూజా హెగ్డేను అభిమానులు బ్యూటీ విత్ బ్రెయిన్ అంటూ ప్రశంసిస్తున్నారు.



# గోల్డెన్ లెగ్ బ్యూటీ నడుము నాభి చూపిస్తూ కవ్విస్తోంది

పవన్ కళ్యాణ్ హీరోగా రూపొందిన భీమ్లా నాయక్ సినిమాలో రానా భార్య పాత్రలో సంయుక్త మీనన్ చిత్ర పాత్రలో నటించిన విషయం తెల్సిందే. ఆ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంతో టాలీవుడ్ లో సక్సెస్ తో సంయుక్త అడుగు పెట్టింది. అప్పటి నుండి సంయుక్తకు వరుసగా విజయాలు దక్కుతూనే ఉన్నాయి.

భీమ్లా నాయక్ సినిమా తర్వాత నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన బింబిసార సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది. ఆ సినిమా అవకాశం వచ్చిన కొన్ని రోజుల్లోనే విరూపాక్ష చిత్రం లో నటించే అవకాశం వచ్చిందట. అయితే బింబిసార సినిమా విడుదల అయ్యి సక్సెస్ ను దక్కించుకుని.. మరో సినిమా సార్ తో కూడా సంయుక్త ప్రేక్షకుల ముందుకు వచ్చి సక్సెస్ ను దక్కించుకుంది.కాస్త ఆలస్యంగా విరూపాక్ష చిత్రం కూడా ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. తాజాగా సాయి ధరమ్ తేజ్ తో కలిసి నటించిన విరూపాక్ష చిత్రం తో కూడా సంయుక్త మీనన్ విజయాన్ని సొంతం చేసుకోవడంతో అంతా కూడా ఈ అమ్మడిని లక్కీ బ్యూటీ అని.. గోల్డెన్ లెగ్ అంటూ పిలుస్తున్నారు. సినిమాలతో యమ బిజీగా ఉన్న ఈ అమ్మడు సోషల్ మీడియా ద్వారా ఇలాంటి ఫోటోలతో సందడి చేస్తూనే ఉంది.హీరోయిన్ గా ఇప్పటి వరకు స్కిన్ షో ఎక్కువ చేయని సంయుక్త మీనన్ సోషల్ మీడియా లో మాత్రం రెగ్యులర్ గా ఇలాంటి అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ వస్తుంది. తాజాగా ఇలా నడుము నాభి అందాలను చూపిస్తూ చూపు తిప్పుకోనివ్వని ఫోటోలను సంయుక్త మీనన్ షేర్ చేసింది.

ఈ స్థాయిలో అందంగా ఉండటంతో పాటు లక్ కలిసి వస్తే త్వరలోనే టాలీవుడ్ స్టార్ హీరోయిన్ గా.. మోస్ట్ క్రేజీ హీరోయిన్ గా నిలిచే అవకాశాలు ఉన్నాయంటూ సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. విరూపాక్ష చిత్రం సక్సెస్ తర్వాత సంయుక్త మీనన్ తన రెమ్యూనరేషన్ ను అమాంతం పెంచేసిందట.

అయినా కూడా ఈ అమ్మడి చేతిలో దాదాపు అరడజను సినిమాలు ఉన్నాయంటూ వార్తలు వస్తున్నాయి.



# బేబీ' జంట కొత్త మూవీ.. ఫస్ట్ సింగిల్ విన్నారా?




టాలీవుడ్ యంగ్ క్యాస్టింగ్ ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జంటగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ ఎపిక్- ఫస్ట్ సెమిస్టర్ నుంచి రిలీజ్ అయిన ఫస్ట్ సింగిల్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.బేబీ జంట కొత్త మూవీ.. ఫస్ట్ సింగిల్ విన్నారా?

టాలీవుడ్ యంగ్ క్యాస్టింగ్ ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జంటగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ ఎపిక్- ఫస్ట్ సెమిస్టర్ నుంచి రిలీజ్ అయిన ఫస్ట్ సింగిల్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. సంచారమే అంటూ సాగుతున్న ఆ పాట మంచి రెస్పాన్స్ అందుకుంటూ.. సూపర్ మెలోడీగా మెప్పిస్తోంది. సినిమా కథలోని మెయిన్ రోల్స్ ఎమోషనల్ జర్నీని సాంగ్ క్లియర్ గా చూపిస్తోంది.ఆ పాటకు ప్రముఖ కవి, రైటర్ గోరటి వెంకన్న లిరిక్స్ అందించగా.. ప్యూర్ తెలుగు పదాలు, హృదయాన్ని తాకే భావాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇండియన్ కల్చర్, ఫారిన్ లైఫ్ స్టైల్ మధ్య ఉండే తేడాలను సింపుల్ గా వ్యక్తపరుస్తూ సంచారమే పాట సాగుతుంది. సినిమా స్టోరీకి అనుగుణంగా, యూత్ మనసుల్లోని ఫీలింగ్స్ వ్యక్తపరిచేలా సాంగ్ ను రూపొందించినట్లు చిత్రబృందం తెలిపింది.సంచారమే పాటకు ప్రముఖ సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వహాబ్ బాణీలు కట్టారు. ఆయన కంపోజిషన్ సాంగ్ కు మరింత అందాన్ని తీసుకొచ్చింది అంతేకాకుండా హేషమ్ అబ్దుల్ వహాబ్, గోరటి వెంకన్న కలిసి సాంగ్ ను ఆలపించడం విశేషం. వారి వాయిస్ పాటలోని భావాన్ని ప్రేక్షకుల హృదయాలకుఅదే సమయంలో సాంగ్ విజువల్స్ పరంగా కూడా ఆకట్టుకుంటోంది. ఫారిన్ బ్యాక్ డ్రాప్ తో షూట్ చేసిన ఆ సాంగ్ లో లండన్ లోని ఫేమస్ స్పాట్స్ చూపించారు మేకర్స్. అక్కడి నేచర్ సీన్స్, సిటీ వాతావరణం మధ్య తెలుగు పాటను చిత్రీకరించిన విధానం ప్రేక్షకులను ఆకర్షిస్తోంది. ఓవరాల్ గా సాంగ్ మ్యూజిక్ లవర్స్ ను ఆకట్టుకుని.. అనేక మంది ఫేవరెట్ లిస్ట్ లోకి చేరిపోయిందని చెప్పాలి.

# మొదటి సినిమా టైమ్‌లో తెలుగు రాదు కానీ ఇప్పుడేమో!



టాలీవుడ్‌లో వేగంగా ఎదుగుతున్న హీరోయిన్లలో ఒకరిగా నిలిచిన సంయుక్త మీనన్ ఇప్పుడు మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. టాలీవుడ్‌లో వేగంగా ఎదుగుతున్న హీరోయిన్లలో ఒకరిగా నిలిచిన సంయుక్త మీనన్ ఇప్పుడు మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. గత కొన్నేళ్లుగా ఆమె నటించిన సినిమాలు వరుస విజయాలను అందుకోవడంతో ఇండస్ట్రీలో ఆమెకు మంచి డిమాండ్ ఏర్పడింది. ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న సంయుక్త చేసిన కొన్ని వ్యాఖ్యలు, ముఖ్యంగా ఆమె తెలుగులో మాట్లాడిన తీరు ఇప్పుడు నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తోంది. సినిమాల్లో తన క్యూట్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్న సంయుక్త, నిజ జీవితంలో కూడా అంతే సరదాగా మాట్లాడే వ్యక్తిత్వం కలిగినట్టుగా ఆ పోడ్‌కాస్ట్ చూస్తుంటే అర్థమవుతుంది. ముఖ్యంగా ఆమె తెలుగులో మాట్లాడే విధానం ప్రేక్షకులను మరింత ఆకట్టుకుంటోంది. ఇండస్ట్రీలోకి వచ్చిన తర్వాతనే తెలుగు నేర్చుకున్న సంయుక్త, తన మొదటి సినిమా టైమ్ లో తనకు తెలుగు రాదని నిజాయితీగా ఒప్పుకున్నారు. వారణాసి: పృథ్వీరాజ్ పాత్రను మిస్ చేసుకున్న నాగార్జున.. ఇంత కథ ఉందా?కానీ సెకండ్ మూవీ విరూపాక్ష టైమ్ లో తాను తెలుగు నేర్చుకున్నానని, తనకు తెలుగుని చాలా ఈజీగా నేర్పించేవాళ్లు ట్యూటర్లుగా ఉన్నారని, వారి వల్లే తాను చాలా త్వరగా తెలుగు నేర్చుకోగలిగానని, మనం ఏదైనా భాషలో మాట్లాడితే దానికి సంబంధించి ఓ బాడీ లాంగ్వేజ్ ఉంటుందని, తన మాతృభాష మాట్లాడేటప్పుడు తన బాడీ లాంగ్వేజ్ ఎలా ఉంటుందో తెలుగు మాట్లాడేటప్పుడు కూడా తన బాడీ లాంగ్వేజ్ దాదాపు ఒకేలా ఉంటుందని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. – బాలయ్య ఎందుకు అంతగా పట్టుపడుతున్నాడు? కాగా ఆ పాడ్‌కాస్ట్‌లో సంయుక్త తెలుగులో మాట్లాడుతున్న వీడియో క్లిప్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. సంయుక్త తెలుగు నేర్చుకున్నప్పటికీ, ఇప్పుడు కూడా తెలుగును కొంత ఇంగ్లీష్‌తో మిక్స్ చేస్తూ మాట్లాడుతుంది.

PRINTED,PUBLISHED, OWNED BY TEHELKA MEDIA NETWORK , DIGITAL NEWS .Regd no : 2019/ 28814 ,EDITOR: K.CHANDRA SHEKHAR,
EXCUTIVE EDITOR : K. SRINIVAS RAO,G6,Madhuranagar,yousufguda,HYDERABAD-500045.e-mail:Tehelkamedianetworks@gmail.com